**అబూ ధాబి క్రౌన్ ప్రిన్సు మరియు UAE సేనల డిప్యూటీ సుప్రీమ్ కమాండర్ భారత్ అధికార పర్యటన (10-12 ఫిబ్రవరి, 2016)**

ఫిబ్రవరి 7, 2016

1. గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి, శ్రీ నరేంద్ర మోది ఆహ్వానం మేరకు, అబూ ధాబి క్రౌన్ ప్రిన్సు మరియు UAE సేనల డిప్యూటీ సుప్రీమ్ కమాండర్, HH జనరల్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహాయన్ 10-12 ఫిబ్రవరి, 2016 లలో భారత్ కు అధికార పర్యటన పై రానున్నారు. అయన తో పాటు మంత్రులు, ఉన్నతాధికారులు మరియు పారిశ్రామికవేత్తలతో కూడిన ఓ ఉచ్ఛస్థాయి డెలిగేషన్ వస్తుంది.

2. ఈ పర్యటనలో, HH అబూ ధాబి క్రౌన్ ప్రిన్సు గౌరవనీయులైన రాష్ట్రపతిని వెళ్లి కలుస్తారు మరియు గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి, శ్రీ నరేంద్ర మోది తో పరస్పర ఆసక్తి కలిగిన అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆగష్టు 2015 లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది UAE లో పర్యటించి ద్వైపాక్షిక బంధాన్ని ఓ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకువెళ్ళాలని రెండు దేశాలు అంగీకరించిన తరువాత జరుగుతున్న పర్యటన ఇది.

3. పరస్పర లాభదాయకమైన వాణిజ్య బంధాలు మరియు విస్తృత ఇరు ప్రజల బంధాలపై ఆధారభూతమైన భారత్ మరియు UAE బంధం చారిత్రాత్మకంగా దగ్గరిది మరియు స్నేహపూర్వకమైనది. చక్కగా సమతుల్యమైన మన ద్వైపాక్షిక వాణిజ్యం 2014-15 లో US $ 59 బిలియన్ కు చేరి, UAE ను మనకు మూడవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిపింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విషయములో UAE భారత్ లో అతి పెద్ద పెట్టుబడిదారులలో ఒకరు. భారత్ యొక్క ఎనర్జీ సెక్యూరిటీ కు ఆ దేశము గణనీయంగా దోహదపడుతుంది మరియు 2014-15 లో భారత్ కు ముడి చమురు ఎగుమతి చేసిన దేశాలలో ఆరవ అతి పెద్ద సరఫరాదారుగా నిలిచింది.

4. UAE లో వున్న దాదాపు 2.6 మిలియన్ల బలమైన భారత నాగరికుల సమూహం ఆ దేశములో అతి పెద్ద ప్రవాసి సమూహం. ఆ దేశ అభివృద్ధికి వారు చేస్తున్న గుర్తించబడిన కృషి మన అద్భుతమైన ద్వైపాక్షిక బంధానికి ముఖ్యమైన మూల కారణం.

5. 7 మిలియన్లకు పైగా భారత నాగరికులు నివసిస్తున్న గల్ఫ్ ప్రాంతం యొక్క భద్రత మరియు స్థిరత భారత్ కు చాలా ముఖ్యం. ఈ ప్రాంతం మనకు అతి పెద్ద వాణిజ్య భాగస్వామి మరియు మూడింట రెండవ వంతు భారత్ యొక్క ముడి చమురు అవసరాలకు ఈ ప్రాంతమే ఆధారం.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 7, 2016